యోగాంధ్ర రాష్ట్రస్థాయి విజేతలను అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర,పార్వతీపురం: రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీల్లో విజేతలుగా నిలిచిన 10 మంది జిల్లా వాసులను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అభినందిం చారు. గురు వారం ఆయన ఛాంబరులో కలిసిన విజేతలను కలెక్టర్ ప్రశంసిస్తూ, జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాకు ద్వితీయ స్థానం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 16,17వ తేదీల్లో 13 విభాగాల్లో రాష్ట్రస్థాయి యోగాంధ్ర పోటీలు విజయవాడలో జరిగిన సంగతి విదితమే. అందులో మూడు ప్రథమ స్థానాలు, రెండు ద్వితీయ స్థానాలు, ఐదు తృతీయ స్థానాలను సాధించడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. పోటీలకు జిల్లానుంచి ప్రత్యేక బస్సులో విజయవాడకు తీసుకువెళ్లి వచ్చిన నోడల్ అధికారి గిరిజన సంక్షేమ శాఖాధికారి ఆర్.కృష్ణ వేణి, సమన్వయ అధికారి, జిల్లా పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ డా.రఘు (రమణ కుమార్) జిల్లా ఆయుష్ శాఖ కన్వీనర్ డా. కె.కె.వర్మ, యోగా గురు మోహన్ గంట యత్ తదితరులను కలెక్టర్ అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్మోహనరావు, ఇతర అధికారులు, విజేతలు తదితరులు పాల్గొన్నారు.

యోగ తోనే మానసిక ప్రశాంతత: ఎమ్మెల్యే

పాలకొండ: యోగ సాధన తో మానసిక ప్రశాంతత ఆరోగ్యం సిద్ధిస్తుందని స్థానిక శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా 21 వ తేదీన జరిగే యోగ డే కార్యక్రమం లో భారత ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలసి పాల్గొనడం జరుగుతుందని వెల్లడించారు,ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగ సాధన చేయాలని పిలుపునిచ్చారు.

సామూహిక బీజామృతంతో విత్తనశుద్ధి

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని బందలుప్పియూనిట్ లో లచ్చిరాజుపేట గ్రామంలో యూనిట్ ఇంచార్జి కర్రి సౌజన్య ఆధ్వర్యంలో సామూహికంగా వరి విత్తనాలను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఎటువంటి ఖర్చు లేకుండా బీజామృతంతో విత్తన శుద్ధి చేయించారు. ఇలావిత్తన శుద్ధి చేయడం వల్ల విత్తనంనుండి, భూమి నుండి వచ్చే తెగుళ్లను నివారిస్తుందని, మొలకశాతం బాగా వస్తుందని, తద్వారా మొక్కలు ఏపుగా, బలంగా పెరుగుతుందని అన్నారు. రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఐసిఆర్పిలు అంబటి శ్రీనివాసరావు, గార సత్యవతి, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ యోగా దినోత్సవంకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దీనికి సంబంధించి అన్నిఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.యోగాంధ్రకుగత నెలరోజుల నుంచి ప్రతిదినం యోగాంధ్ర కార్యక్రమం వివిధస్థాయిలలో నిర్వహించామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ జె.రామారావు, కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు తెర్లి రవికుమార్, వ్యాయామ అధ్యాపకులు మర్రాపు తాతబాబు విద్యార్థులు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు,

గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బెలగాం: గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. పార్వతీపురం రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొమరాడ మండలం రాజ్యలక్ష్మీపురం గ్రామానికి చెందిన రౌతు మోహనరావు(63) కూనేరులో ఉంటున్న తన తోడల్లుడు గ్రామంలో కూలిపనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. గురువారం ఉదయం కాలకృత్యాల నిమిత్తం కూనేరు గ్రామం నుంచి రైలు పట్టాల వైపు వచ్చిన సమయంలో రైల్వే గేటుకు సమీపంలో పార్వతీపురం నుంచి రాయగడ వైపు వెళ్లిన గుర్తు తెలియని రైలు బండి ప్రమాదవశాత్తు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడన్న సమాచారం మేరకు పార్వతీ పురం రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రి మార్చ్యురీకి తరలించారు. పార్వతీపురం రైల్వే హెడ్ కానిస్టేబుల్ రత్నకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

ఈగల్ బృందం, నార్కోటిక్స్ సెల్ జిల్లా ఇన్చార్జ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా ఈగల్ బృందం, నార్కోటిక్స్ సెల్ జిల్లా ఇన్చార్జ్ పి కృష్ణమోహన్ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటరమణమూర్తి హాజరై, విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ సందర్భంగా విద్యార్థులు కు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ఫలితాలు మరియు వాటిని నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించబడింది. డ్రగ్స్ సంబంధిత సమాచారం ఇచ్చేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 యొక్క ఉపయోగం, అవసరం, మరియు గోప్యతకు సంబంధించిన అంశాలపై కూడా వివరించడమైంది.

చైతన్య విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలి...

ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో జరుగుతున్న అక్రమాలను వెలికి తీసేందుకు ప్రయత్నించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు పార్వతీపురం కేంద్రం లో శ్రీ చైతన్య స్కూల్ నందు పుస్తకాల వ్యాపారాన్ని వెలికి తీసి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా బి.రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో అక్రమంగా పాఠ్యపుస్తకాలు యూనిఫాములు పేరుతో వేలకు వేలు విద్యార్థుల దగ్గర నుంచి దోచుకుంటున్నారని విద్యా సంవత్సరం రాకముందే అనేకమైన అక్రమ అడ్మిషన్లు పేరుతో విద్యార్థులు నిలువెల్లా మోసం చేశారని ప్రస్తుతం పుస్తకాలు, యూనిఫాం, పాకెట్ ఫీజు, బిల్డింగ్ ఫీజ్ అనేక రకమైన ఫీజులతో విద్యార్థుల పైన అధిక ఒత్తిడి కి గురి చేస్తున్నారని, ఇంత వ్యాపారం జరుగుతున్న జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం వారి పైన చర్యలు తీసుకోవడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఈ విద్యా వ్యాపారాన్ని అరికట్టని ఎడల జిల్లావ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.జిల్లా విద్యాశాఖ సూపర్డెంట్ అధికారి స్కూల్ కి చేరుకొని బుక్స్ ఉన్న రూముని సీట్ చేయడం జరిగింది అని అన్నరు.దీనికి జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణం, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.

సమయపాలన తప్పనిసరి : ఏపీవో తులసీదాస్

విశాలాంధ్ర-జియ్యమ్మ వలస: ఉపాధి హామీ వేతనదారులు ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించారని, ఇచ్చిన కొలతల ప్రాప్తికి పనులను పూర్తిచేయాలని ప్రతి వేతన గారు తనతోపాటు గుణపాం గాని పార గాని తప్పనిసరిగా తీసుకుని రావాలని ఆయన ఉపాధి హామీ పనులు చేస్తున్న వేతన దారులకు ఉపాధి హామీ ఏపీఓ ఈగల తులసీదాస్ ఆదేశించారు. గురువారం మండలంలోని పెదబుడ్డిడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో భాగంగా పంచాయతీ పరిధిలో చేపడుతున్న పనుల వద్దకు వెళ్లి మస్టర్ లోని హాజరును ఫారం పొంద్లను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ పంచాయితీ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు వావిలపల్లి వరహాల నాయుడు పాల్గొన్నారు.

జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించిన కలెక్టర్



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణ పరిధిలోని మార్కెట్ యార్డ్ వద్ద నిర్మించబోతున్న జీడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల కు, సిబ్బందికి ఆయన పలు సూచనలు, సలహాలు ఇస్తూ మార్గదర్శకాలతో దిశా నిర్దేశం చేశారు. వీలైనంత త్వరగా ప్రాసెసింగ్ ప్రారంభం కావాలని, దీనిపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) శాస్త్రవేత్తలకు సూచించారు. నాణ్యమైన జీడి పిక్కలను కొనుగోలు చేయాలని, ఇక్కడి జీడికి బ్రాండింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఐటిడిఎ ఏపీడి ఎ.మురళీధర్, కెవికె శాస్త్రవేత్త శ్రీనివాసరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

- ఉమ్మడి జిల్లాల సహకార సంఘాల గౌరవాధ్యక్షులు పి. కామేశ్వరరావు డిమాండ్
- జిల్లా డిసిసిబి కార్యాలయంవద్ద ధర్నా

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లాలో జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ తీరుపై నిరసన వ్యక్తంచేస్తూ, జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారంనాడు జిల్లా డిసిసిబి కార్యాలయంవద్ద నిరసనను వ్యక్తం చేసి ధర్నా చేశారు. ఈసందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి జిల్లాల సహకార సంఘాల గౌరవాధ్యక్షులు పి. కామేశ్వరరావు మాట్లాడుతూ జీఓ నంబరు 36/28.01.2016 ప్రకారం హెచ్ఆర్ పాలసీ వసూలు చేయాలన్నారు. 2019 నుంచి 2024 వరకు వేతన సవరణ జరిపి కొత్త జీతాలు నిర్ణయించాలన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచే విధంగా డిఎల్ఎసిలో తీర్మానించాలన్నారు. 01-03-2019 తరువాత విధులను నిర్వహిస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలన్నారు. రెగ్యులర్ సిబ్బందిని పిఎసిఎస్ లో ఖాళీగా ఉన్న సిఇఓ పోస్టులకు ఎంపిక చేసి ఖాళీలను సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలన్నారు. ప్రస్తుతం డిసిసిబి సిఇఓ ఇచ్చిన డిఎ సర్కులర్ ప్రకారం నేటి వరకు డిఎ అమలు కాలేదని, వెంటనే అమలు చేయాలన్నారు. మన్యం జిల్లాలో పిఎసిఎస్ ఉద్యోగులకు అడ్వాన్సు రూపంలో జీతాలు చెల్లించడం చట్టవిరుద్ధమన్నారు. అందుకే జీతాలు చెల్లించేందుకు పర్సన్ ఇన్చార్జులకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలన్నారు. మాకు రావాల్సిన వేతన సవరణలు పూర్తి చేసి మాకు కొత్తజీతాలు నిర్ణయించాలని, డిమాండ్ చేసారు. జిల్లా సహకార సంఘ అధికారి ఉద్యోగుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తున్నారని, జీతాలను అడ్వాన్సుల్ కింద చెల్లిస్తున్నారని, రకరకాలుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులను వేధిస్తున్నారని ఆయన తీరుకు నిరసనగా శుక్రవారం నుండి ఉద్యోగులు నాన్ కోపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.అనంతరం జిల్లా సహకార అధికారి పి. శ్రీరామ్మూర్తికి ఆ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. సత్యరావు, బి. రామునాయుడు, నారాయణరావులతో పాటు సభ్యులు వినతపత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ 160 కోశాధికారి ఎ.వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ లో రైతన్నకు ఇబ్బందులు రానివ్వం

కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర-జియ్యమ్మ వలస : ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆ దిశగా లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని అందులో భాగంగా ఈ ఖరీఫ్ సీజన్లో ఏ ఒక్క రైతుకు ఎటువంటి ఇబ్బంది రానివ్వమని కురుపాం ఎమ్మెల్యే రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి స్పష్టం చేశారు గురువారం మండలంలోని తురక నాయుడు వలస గ్రామంలో గల హరిజనవాడలో యువకులు శ్రమదానంతో నిర్మించిన రచ్చబండ ను ప్రారంభించిన అనంతరం ఆమె తురక నాయుడు వలస పెద కుదమ గ్రామాలలో రైతులకు సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు కావలసిన విత్తనాలు పచ్చిరొట్ట విత్తనాలు ఎరువులు సబ్సిడీలపై ప్రభుత్వం ఇస్తుందని ఆమె అన్నారు. ఎక్కడ రైతులకు ఇబ్బందులకు తావియ్యకుండా వ్యవసాయ శాఖ అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అందులో భాగంగా రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ వస్తోందని ఆమె అన్నారు. ఈమె వెంట తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ మండల అధ్యక్షులు బొంగు సురేష్ టిడిపి మండల అధ్యక్షులు పళ్ళ రాంబాబు రాష్ట్ర ట్రైబల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ నందివాడ కృష్ణ బాబు ఒట్టిగడ్డ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మూడడ్ల సత్యం నాయుడు వైస్ చైర్మన్ ముంజేటి ప్రసాద్ దంగభద్ర సర్పంచ్ జోగి భుజంగరావు, తురక నాయుడు వలస సర్పంచ్ పోతల నాగమణి దాసరి రామారావు నాయుడు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే లక్ష్యాలు సాధించడం సాధ్యం

విద్యార్థులతో జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్, టీడీపీ ఇన్‌ఛార్జ్ ఈశ్వరి

విశాలాంధ్ర-చింతపల్లి : ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని ఇష్టపడి విద్యను అభ్యసిస్తే అనుకున్న లక్ష్యాలను సాధించడం సాధ్యమని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ బొర్రా విజయరాణి లతో కలిసి గురువారం చింతపల్లిలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ వసతి గృహ పాఠశాలలో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి వారు ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే ప్రణాళిక బద్ధంగా కృషి చేయాల్సి ఉందని, అప్పుడే ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం దక్కుతుందన్నారు. అదే విధంగా యోగ కార్యక్రమాన్ని ఈవెంట్ గా కాకుండా దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. మన్య ప్రాంతం నుంచి విశాఖపట్నంలో జరిగే ప్రపంచ యోగా డే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అవకాశంను గిరిజన విద్యార్థులు అదృష్టంగా భావించాలన్నారు. విశాఖలో జరిగే యోగా డే కార్యక్రమం గిన్నిస్ బుక్ లో రికార్డుగా నమోదు అవుతుందన్నారు. ఇటీవల షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ లకు ఎంపిక చేసి విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు నిచ్చింద న్నారు.. ఈ కార్య క్రమంలో స్థానిక మండల అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి, సర్పంచ్ దురియ పుష్పలత, జిసిసి డివిజనల్ మేనేజర్ బి వెంకటేష్, మేనేజర్ సుగునాదం, తెదేపా డివిజన్ నాయకులు పాండు రంగస్వామి,తెదేపా సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, పెదిరెడ్ల బేతాళుడు, తెదేపా పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, ఆంద్రాబు లక్ష్మణ్, శెట్టి నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, గోసరెడ్డి సోమేశ్వరరావు,సతీష్, ఏనుగుల సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి, వీరేంద్రకుమార్, లోతుగెడ్డ సర్పంచ్ చింతర్ల సునీల్, మాజీ ఎంపీటీసీ లు సొలబం కంతం నాయుడు, అరడా వీరబాబు, ఆశ్రమ బాలికల పాఠశాల వార్డెన్ నూక రత్నం తో పాటు ఆశ్రమ వసతి గృహ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, జిసిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ఎనీమియా వ్యాధి నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: సికిల్ సెల్ ఎనీ మియా వ్యాధి నిర్మూలనపై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి రాకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మొదలైన ర్యాలీ మూడు రోడ్ల జంక్షన్ మీదుగా డుంబ్రిగూడ పురవీధుల గుండ వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని అంబిక, శౌరి, హెల్త్ అసిస్టెంట్లు స్వామి, హరికృష్ణ, ఏ నేమ్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అరకులో ఆగని అక్రమ కట్టడాలు : సీపీఐ

దర్జాగా నిర్మాణాలు చేపడుతున్న గిరిజనేతరులు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: 1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజన ప్రాంతంలోని గిరిజనులకే చోటు లేకుండా ఆక్రమించుకొని గిరిజనేతరులు దర్జాగా అక్రమ కట్టడాలు చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. సింహాచలం అన్నారు. మండలంలోని అరకు, సంతబయలులో ఆయన పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనులకే చోటు లేకుండా గిరిజన నేతరులు స్థలాలు ఆక్రమించుకొని అక్రమంగా శాశ్వతంగా ఉండేందుకు నివాస గృహాలతో పాటు కిరాణా దుకాణాలు కూడా నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ రెవిన్యూ శాఖ సిబ్బంది పట్టించుకోకపోవడం విశేషమని చెప్పారు. ప్రధానంగా అరకు సంత బయలులో వారపు సంత జరిగే ప్రదేశాలలో కూడా ఆక్రమించి కట్టుకుం టున్నారని చెప్పారు. 1/70 చట్టానికి వ్యతిరేకంగా అరకు సంత బయలు గ్రామంలో ఇష్ట రాజ్యాంగ గిరిజన నేత రులు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ కూడా రెవెన్యూ శాఖ చూసి చూడనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించి అక్రమంగా నిర్మించుకుంటున్న కట్టడాలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

డయేరియా మరణాలు రాకుండా చూడాలి

విశాలాంధ్ర-బలిజిపేట: డయేరియా మరణాలు లేకుండా చూడాలని క్రాంతి కిరణ్మయి అన్నారు బలిజిపేట మండ లంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల నుండి ఈ కార్యక్రమంలో చేపడుతున్నామని 16వ తేదీ నుండి జూలై 31 వరకు ఈ కార్యక్రమంలో నిర్వహించబడునని ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు మండలంలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడీ కేంద్రంలోనూ నిర్వహించబడునని తెలిపారు పిల్లల తల్లులకు అవగాహన కల్పిస్తారు దీనిని నివారణకు ఓఆర్ఎస్ జింక మాత్రలు ఉపయోగించాలని తెలిపారు అధికముగా మొదటి ప్రాంతంలోనూ గిరిజన ప్రాంతంలోనూ వరద ప్రాంతంలో డయోరియా వ్యాధులు రాడానికి అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అల్లూరు జిల్లా నుండి యోగాంధ్రకు 500 బస్సులు

అంతరాయం కలగకుండా పోలీస్ వారి ముందస్తు చర్యలు

విశాలాంధ్ర-కొయ్యూరు : పాడేరు, చింతపల్లి, అరకు ఘాట్ రోడ్డు మీదుగా యోగాంధ్ర కార్యక్రమానికి విశాఖపట్నం వెళుతున్న బస్సులకు అంతరాయం కలగ కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు కొయ్యూరు సీఐ పీ.వీ. రమణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఘాట్ రోడ్డుపై భారీ వాహనాల రాకపోకలు నిలుపుదల చేసామని, వాహనదారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని సీఐ పీవీ రమణ తెలిపారు జిల్లా ఎస్పీ అమిత్ భర్దర్ ఆదేశాల మేరకు ముందు జాగ్రత్త చర్యగా అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు, చింతపల్లి, పాడేరు, అరకు మండలాల నుండి యోగేంద్ర కార్యక్రమానికి విశాఖపట్నం వెళ్లేందుకు 500 బస్సులను ప్రభుత్వ వారు ఏర్పాటు చేశార నారు ఘాట్ రోడ్డు మీదుగా ప్రయాణం చేస్తున్న బస్సులకు అంతరాయం కలగ కుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా ఈనెల 19వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి 21వ తేదీ వరకు ఘాట్ రోడ్ మీదుగా భారీ వాహనాల రాకపోకలను నిలుపుదల చేశామన్నారు. అందువల్ల భారీ వాహనదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కొయ్యూరు సీఐ వెంకటరమణ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు

దయనీయ స్థితిలో సత్యసాయి మంచినీటి పథక సిబ్బంది...

జీతాలు లేక లబోదిబోమంటున్న వైనం

విశాలాంధ్ర- దేవీపట్నం: తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం, పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ సత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ద్వారా సుమారు 5 మండలాలలో విస్తరించి ఉన్న సుమారు 85 గ్రామాలకు ఈ ప్రాజెక్టు ద్వారా 53 మంది కార్మికులు రాత్రి పగలు తేడా లేకుండా త్రాగునీరు సరఫరా చేస్తున్నారు ప్రాణాంతకమైన కరోనా వైరస్ కు కూడా భయపడకుండా కరోనా సమయంలో కూడా ప్రజలకు మంచినీరు అందించారు అలాంటి ఈ సత్యసాయి కార్మికులకు సుమారు 18 నెలలుగా జీతాలు పిఎఫ్ ఎస్ఐలు లేక కార్మికులు కార్మిక కుటుంబాలు ఆకలితో పస్తులు ఉండాల్సి వస్తుందని కార్మికులు వాపోతున్నారు, 'జీతాలు రావాలంటే సమ్మె చేయాల్సిందే' అన్నట్టుగా ఈ ప్రాజెక్టు యొక్క యాజమాన్యం వ్యవహరిస్తుంది .సమ్మెలు చేసిన ధర్నాలు చేసిన అరకొర జీతాలు ఇస్తున్నారు తప్ప పూర్తిస్థాయి న్యాయం జరగడం లేదు ప్రాజెక్టు యొక్క మెయింటినెన్స్ కూడా అస్తవ్యస్తంగా తయారయింది చెడిపోయిన పంపులు మోటార్లు తుప్పు పట్టిన పైపులైన్లు ఎక్కడికక్కడ లీకులు, జీతాలు లేకపోయినా చెడుపోయిన యంత్ర సామాగ్రితో కార్మికులకు తప్పని తిప్పలు, ఒక ప్రక్కన బడులు తెరిచిన పిల్లలను బడుల్లో చేర్పించాలంటే ఫీజులు కట్టలేని పరిస్థితి, మరి ఇలాంటి దయనీయమైన పరిస్థితిలో ఉన్నటువంటి సత్యసాయి మంచినీటి పథకం కార్మికులను పూర్తిస్థాయి బకాయి జీతాలు అందించాలని ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారిని కాంట్రాక్టర్ వారిని కార్మికులు కోరుచున్నారు

ఉపాధ్యాయుడికై వేచిచూసి ... ఇంటికి తిరుగు ప్రయాణం

- వారం రోజులుగా రోజూ ఇదే పరిస్థితి
- విద్యార్థులు నిరసన తెలియజేస్తున్నా చలించని అధికారులు

విశాలాంధ్ర-అనంతగిరి : వేసవి సెలవలు ముగించుకుని పాఠశాలలు పునః ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నా నేటి వరకు పాఠశాలకు ఉపాధ్యాయులు అందుబాటులోకి రాకపోవడంతో విద్యార్థులు పాఠశాలల వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని వివిధ రూపంలో విద్యార్థులు పాఠశాలల వద్ద నిరశన కార్యక్రమం చేపట్టారు. మండలానికి మారుమూల పెద్దకోట పంచాయతీ పరిధి వేలమామిడి. కివర్ల పంచాయతీ పరిధి టెంకల బంధ ప్రాథమిక పాఠశాలు ఉన్నాయి. అయితే వేలమామిడి పాఠశాలలో 30 మంది పైగా విద్యార్థులు చదువుతున్నారు. అయితే గతంలో ఆ పాఠశాలను పనిచేసిన ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లడంతో నేటి వరకు ఉపాధ్యాయుడు రాలేదు. దీంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లి రోజంతా వేసి చూసిన రాకపోవడంతో ఇంటి బాట పడుతున్నారు. గతంలో పనిచేసిన భాష విద్యా వాలంటరీ కొనసాగింపు పై విద్యా శాఖ నుండి ఎటువంటి ఆదేశాలు లేకపోవడంతో పాఠశాలకు వెళ్లడం లేదు .అలాగే టెంకలబంధ పాఠశాలలో 20 మంది విద్యార్థులు చదువుతున్నారు అయితే ఈ పాఠశాలకు చీడీవలస ఎంపీపీ పాఠశాల నుండి ఒక్క ఉపాధ్యాయుడు అక్కడకు వెళ్లి విద్య బోధనలు అందించేవారు. ఇది ఇలా ఉన్నప్పటికీ గత ఏడది టెంకలబంధ నుండి చీడీవలస పాఠశాలకు వెళ్లాలంటే రెండు కిలోమీటర్ల దూరం అయితే వర్షాకాలంలో మార్గమధ్యలో ఉన్న గెడ్డ ఉప్పొంగి పోతున్నడంతో పాఠశాలకు వెళ్లలేక తమ గ్రామం వద్ద పాఠశాల ఏర్పాటు చేయాలని తల్లితండ్రులు విజ్ఞప్తి మేరకు గ్రామస్తులు సహాయంతో తాత్కలిక రేకుల షెడ్డు ఏర్పాటుచేయడం వలన విద్యార్థులు చదువుకునేవారు అయితే ఈ ఏడది పాఠశాలలు పునర్ ప్రారంభమై రోజులు గడుస్తున్న నేటి వరకు పాఠశాలలకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువుకోలేని పరిస్థితితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా సరే విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణము ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అసంపూర్తిగా దర్శనమిస్తున్న భవనాలు

లక్షలాది రూపాయలు ప్రజాధనం వృధా

పూర్తిస్థాయిలో నిర్మించి ఉపయోగించుకోవాలని కోరుతున్న గిరిజనులు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: మండలంలోని కించమండలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్ర భవనం అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన ఈ భవనాలు ప్రస్తుతం అసంపూర్తిగా పడి ఉండడంతో ఎందుకు పనికి రాకుండా ఉన్నాయి. స్లాబ్ దశ వరకు నిర్మించి ప్లాస్టింగ్ తలుపులు వేయకుండా వదిలేశారు. సొంత భవనాలు లేక సచివాలయం రైతు భరోసా కేంద్రాలను ప్రస్తుతం పరాయి పంచన నిర్వహణను సిబ్బంది కొనసాగిస్తున్నారు. అయితే ఆ భవనాలు వర్షాకాలంలో వర్షాలకు వర్షపు నీరు కారు తొండడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నట్లు అంటున్నారు. ప్రతి పంచాయతీ కేంద్రంలో సొంతభవనాలు ఉండాలట ఉద్దేశంతో గత ప్రభుత్వం సచివాలయ భవనాలను నిర్మించింది. అయితే ఈ భవనాలు అసంపూర్తిగా నిర్మించి వదిలేయడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయి. లక్షలాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చు చేసి అసంపూర్తిగా భావనలను వదిలేయడం వల్ల ఎవరికి ఉపయోగం లేదని, తక్షణమే పూర్తిస్థాయిలో నిర్మించి ఉపయోగించుకోవాలని స్థానిక గిరిజనులు కోరుతున్నారు.

ఆసనాలు కాదు... గిరిజనుల అవస్థలు చూడండి...!

ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: యోగాసనాలు కాదు గిరిజన ప్రాంతాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, గిరిజనులు పడుతున్నావాస్థలను గుర్తించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే రామస్వామి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో అనేక గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం యం లేని గ్రామాలు ఉన్నాయని త్రాగునీరు నమస్య లేని గ్రామాలు ఉన్నాయని ఇప్పటికే గుమ్మలక్ష్మం పురం మండలం దేరువాడ నుండి వనకబడి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు రోడ్డు మంజూరైన ఫారెస్ట్ అధికారులు ఆటంకంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు దీంతో గిరిజనులు డోలి కష్టాలు తప్ప దం లేదన్నారు. మండలం రావికోన పంచాయతీ పరిధిలో గల గంగమామపురం గ్రామానికి పక్కా రోడ్డు లేక అవస్తులు పడుతున్నారు, అలాగే డొకిశీల గ్రామపంచాయతీ పరిధిలో గల ములక్కాయ వలస ,గంజి గడ్డ కొత్తవలస కోయమెట్టవలస జోగుదరిమెట్ట ఇలా అనేక గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతుంటే యోగాలు పేరుతో గిరిజనులను ప్రభుత్వాలు మోసం చేసి కాలక్షేపం చేస్తున్నాయని మండిపడ్డారు. మంచినీరు లేక ఇబ్బంది పడుతుంటే అధికారులు అందరూ కూడా యోగాసనాలు పేరుతో ఆఫీసుల చుట్టూ సచివాలయ ఉద్యోగులస్తులను తిప్పుతున్నారు. అలాగే అనేక క్రితం గ్రామాలకు రోడ్లు మంచినీరు సౌకర్యాలు పైన దృష్టి పెట్టకుండా ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు యోగాసనాలు పేరుతో సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన్యం జిల్లాలో కొండ కోనల్లో గిరిజనులకు ఎటువంటి రోడ్డు గాని మంచినీరు గాని వైద్యం గాని అందడం లేదు ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు అధికారులు గిరిజన ప్రాంతాల సమస్యల పైన దృష్టి పెట్టకుండా యోగాలు పేరుతో కాలక్షేపం చేయడం సమసమయం కాదని ఆందోళన వ్యక్తం చేశారు అలాగే రోడ్లు మంజూరైన చేసినప్పటికీ ఫారెస్ట్ అధికారులు ఆటంకుతో పనులు నిలిచిపోయాయని తెలిపారు దీంతో గిరిజనులకు కష్టాలు తప్పడం లేదన్నారు విజన్ 2047 పేరిట కేంద్రం లో ఎన్డీఏ ప్రభుత్వం గిరిజనోద్దరణ పేరుట రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాటలకే పరిమితమయ్యారని విమర్శించారు గిరి గ్రామాలలో కనీసౌక్యాలు మృగ్యామయన్నారు. గిరిజన యువతి యువకులు ఎంఏలు బిఈడి లు పీజీలు చేసి ఖాళీ ఉన్నారని వారికి ఎటువంటి ఉపాధి కల్పించకుండా యోగాలు పేరుతో నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని అందులో భాగంగానే యోగాలు యోగశనాలు పేరిట ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతను పక్క ద్వారా పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

నిరూపించండి లేదా క్షమాపణ కోరండి

రాజన్నదొర పై అనుచిత వాఖ్యలు చేసిన వేణుగోపాల్ కు గిరిజన ప్రజాప్రతినిధుల అల్టిమేటం

విశాలాంధ్ర-సాలూరు: పట్టణంలో ఇటీవల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం లో మక్కువ మండల తెదేపా అధ్యక్షుడు గుళ్ళ వేణుగోపాల్ ప్రసంగిస్తూ మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ను దగాకోరుగా అభివర్ణించడం తగదని పాచిపెంట మండల అధ్యక్షురాలు బద్నాన ప్రమీల అన్నారు.రాజన్నదొర పై వేణుగోపాల్ చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తూ నియోజకవర్గంలో ఉన్న గిరిజన ప్రజాప్రతినిధులు గురువారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో ముందుగా బద్నాన ప్రమీల మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైన రాజన్నదొర ఉన్నతోద్యోగం విడిచిపెట్టి నిస్వార్ధంగా ప్రజాసేవ చేశారు కాబట్టే నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారన్నారు.ఉత్తమమైన వ్యక్తిత్వం కలిగిన రాజన్నదొర ను దగాకోరు గా విమర్శించడాన్ని అదే సభలో ఉన్న ప్రస్తుత మంత్రి సంధ్యారాణి ప్రోత్సహించడం అత్యంత బాధాకరమన్నారు.గిరిజనుడు అనే చులకన భావంతో రాజన్నదొర ను ఆధిపత్య కులానికి చెందిన వేణుగోపాలరావు కారుకూతలు కూయడాన్ని గిరిజనలోకం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ప్రజల్లో ఆదరణ పొందాలంటే సంక్షేమం,అభివృద్ధి చేయాలే తప్ప మైకు దొరికిందని మాజీ ప్రజా ప్రతినిధులపై చౌకబారు విమర్శలు చేయడం శోచనీయమన్నారు. వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొండగొర్రి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గానికి బ్రతుకు తెరువు కోసం వలస వచ్చిన గుళ్ళ వేణుగోపాల్ నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు.దగాకోరు అంటే మోసం చేయడమని రాజన్నదొర చేసిన మోసం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. తోణాం సర్పంచ్ మువ్వల ఆదయ్య మాట్లాడుతూ మక్కువ మండలం లో సీనియర్ నాయకులు ఎంతో మంది ఉన్నారని వారెవరూ వేణుగోపాల్ లా నోరు పారేసుకోవడం లేదన్నారు.పార్టీ అధికారం లోకి వచ్చిన తరువార తరుచూ వివాదాస్పద వాఖ్యలు చేయడం వేణుగోపాల్ కి పరిపాటిగా మారిందన్నారు. రాజన్నదొర పై చేసిన వాఖ్యలను నిరూపించాలని లేని ఎడల క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి చెప్పుకోవడానికి ఏమీ లేక చౌకబారు విమర్శలు చేస్తున్నారని కురుకూటి ఎంపిటిసి గెమ్మెల సుబ్బు అన్నారు.తెదేపా అధికారం లో ఉంది కాబట్టి తెదేపా నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడు తున్నారని ఈ విధానం సరికాదన్నారు.వైకాపా అధికారం లోకి వచ్చిన తరువాత గిరిజన ప్రజా ప్రతినిధుల పవర్ ఏమిటో నీకు రుచి చూపిస్తామని హెచ్చరించారు. క్షమాపణ చెప్పకుంటే చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని తెలిపారు. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యే గా,ఒక దఫా ఉపముఖ్యమంత్రి గా పని చేసిన రాజన్నదొర ను వార్డు మెంబర్ కూడా కానీ వేణుగోపాల్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షుడు నెమలిపిట్ట కళ్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి లోకేష్ ను కూడా ఏనాడు చౌకబారు విమర్శలు రాజన్నదొర చేయలేదన్నారు.మంత్రి సంధ్యారాణి మాత్రం మాజీ ముఖ్యమంత్రిని ఏవిధంగా సంభోదిస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. రాజకీఒయాలలో పదవులు శాశ్వతం కాదని ఒకసారి ఎమ్మెల్యే అయినంత మాత్రాన దగ్గర ఉండి అనుచరులతో ప్రతిపక్ష నాయకులను తిట్టించడం సరికాదన్నారు.రాజన్నదొర హయాంలో మంజూరు అయిన రహదారులు, వంతెనలను ప్రారంభోత్సవం చేయడం తప్ప ఏడాది లో సంధ్యారాణి చేసిన అభివృద్ధి ఏమిటో చూపాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో డిపాజిట్ కూడా రాని వేణుగోపాల్ నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యే గా ఎన్నికయిన రాజన్నదొర ను విమర్శించే స్థాయి లేదన్నారు.తెదేపా కు గతిలేక ఓటుబ్యాంక్ లేని గుళ్ళ వేణుగోపాల్ ను మండల పార్టీ అధ్యక్షుడు గా కొనసాగిస్తున్నారన్నారు.ఎటువంటి అనుమతులు లేకుండా తనకారుకి ప్రోటోకాల్ సైరన్ ను అమర్చి వేణుగోపాల్ తిరుగుతున్నాడని,దీనిపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామన్నారు.గిరిజన నాయకులను కించపరిస్తే సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమం లో వీరితో పాటు సాలూరు మండల ఎంపిపి గరుగుబిల్లి రాములమ్మ, వైస్ ఎంపిపి రెడ్డి సురేష్,సీనియర్ నాయకులు దండి శ్రీనివాసరావు, మరుపల్లి ఎంపిటిసి జన్ని సీతారాం,చోడిపల్లి బీసు,కొండపల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

1414 రోజులు పూర్తిచేసుకున్న అమ్మ అన్నప్రసాద వితరణ కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా కేంద్రంలోని జిల్లాప్రభుత్వా సుపత్రి ఆవరణలో రోగులకు, రోగులబంధువులైన పేదలకు పట్టెడన్నంపెట్టేందుకు శ్రీకారం చుట్టిన జిల్లెల్లమూడి అమ్మ సేవాసమితి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి గురువారంతో 1414 రోజులు పూర్తిచేసుకున్నామని సంస్థఅధ్యక్షులు గంటేడ సోమేశ్వరరావు, కార్యదర్శి గంటేడ చిన్నమునాయుడులు తెలిపారు. విశ్వజనని జిల్లెల్లమూడి అమ్మ దివ్యఆశీస్సులతో, దివ్యసంకల్పంతోపాటు, గురువు విశాల రామచంద్రరావు ప్రేమానురాగాలతో, జిల్లెల్లమూడి అమ్మ సన్నిధిలో చదువుకొని, పదవీవిరమణచేసిన పూర్వ విద్యార్థులైన అమ్మబిడ్డలు, దాతల సహాయ సహకారాలతో నిర్విఘ్నముగా నిరాటకముగా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.అమ్మ దివ్య ఆశీస్సులతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిరాటంకంగా నిర్వహించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు,పి చిన్నమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన పని గంటల భారాన్ని తగ్గించాలి: ఏపీపీటీడీ

డిపో వద్ద నిరసన

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: ఆర్టీసీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన పని గంటల భారాని తగ్గించాలని ఎస్.డబ్లు.ఎఫ్ పార్వతీపురం డిపో కార్యదర్శి ఏ.ఎస్.తాతబాబు అన్నారు. ఎస్.డబ్ల్యు.ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం పార్వతీపురం స్థానిక ఆర్టీసీ డిపో గేటు బయట నిరసన తెలిపారు. సిబిటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, జిల్లా కోశాధికారి గొర్లి.వెంకటరమణ కార్యక్రమానికి సంపూర్ణ మత తెలిపారు.ఈ సందర్భంగా ఏ.ఎస్.తాతబాబు మాట్లాడుతూ కార్మికుల పని దినాలను ఎనిమిది నుండి పది గంటలకు పెంచడానికి ఎస్.డబ్ల్యు.ఎఫ్ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 1/20219 సర్క్యులరును యధావిదంగా అమలు చేయాలని, జీఓ నెంబర్ 70 లో ఉన్న కార్మిక చట్టాలను అమలు చేయాలని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, డ్రైవర్ కండక్టర్ పోస్టులను రిక్రూట్ చేయాలని, మహిళలకు నైట్ షిఫ్ట్ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కర్మశంగా వ్యవహరి స్తుందని మండిపడ్డారు. కార్పొరేట్లకు లాభాలను పెంచి పోషించేందుకే బిజెపికి మద్దతు తెలుపుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం అన్ని రంగాల కార్మికులపై పని గంటలు పెంచుతూ తీవ్రమైన భారాన్ని వేసిందని తెలిపారు. దీనివలన కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని శ్రమను అధికంగా దోచుకొని, తక్కువ వేతనం అందించే ప్రయత్నం నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతుందని దీనిని సిఐటీయు వ్యతిరేకిస్తూ జులై 9న దేశవ్యాప్త జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం డిపో ఎస్ డబ్ల్యు ఎఫ్ అధ్యక్షులు ఎస్.ఎస్.రావు, కోశాధికారి వెంకటీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డయాబెటిస్ రెటీనా కంటి పరీక్షల తనిఖీలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/ బెలగాం : పార్వతీపురం లయన్స్ క్లబ్ కల్యాణ మండపంలో పార్వతీపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం విశాఖ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత డయాబెటిస్ రెటీనా కంటి పరీక్షల తనిఖీలు నిర్వహించారు. విశాఖ ఐ హాస్పిటల్ రెటీనా స్పెషలిస్టు వైద్యులు డా. కాపారపు లావణ్య తన సిబ్బందితో కలసి వైద్య పరీక్షలు నిర్వహించారు. పార్వతీపురం కంటి వైద్యులు, లయన్స్ క్లబ్ మెంబర్ డాక్టర్ యాళ్ల వివేక్ సహాయ సహకారాలు అందించారు. సుమారుగా 62మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 8మందికి మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖ ఐ హాస్పిటల్ కు రిఫర్ చేశారు. ఈసందర్భంగా డా. వివేక్, డా. లావణ్య మాట్లాడుతూ డయాబెటిస్ ఉన్నవారు తప్పనిసరిగా సంవత్సరానికి ఒకసారి రెటీనా పరీక్షలు చేసుకోవాలని, వైద్యుని సలహా మేరకు మందులు తప్పనిసరిగా వాడుతుండాలని తెలిపారు. రెటీనా 4 స్టేజీలలో ఉంటుందని డయాబెటిస్ రోగులు మందులు వాడుతూ రెటీనా టెస్టు చేసుకోవడం వలన అది ఏ స్టేజిలో వుందో తెలుసుకోవడం జరుగుతోందని ఇప్పుడు వస్తున్న సరికొత్త టెక్నాలజీతో నయం చేయవచ్చని 1, 2 స్టేజీలలో అయితే నయం చేయవచ్చని 3, 4 స్టేజీలలో నయం చేయడం కష్టమని తెలిపారు. పార్వతీపురంలో మొట్టమొదటిసారిగా రెటీనా పరీక్షలు లయన్స్ క్లబ్ ద్వారా చేయడం జరిగిందని పార్వతీపురం లయన్స్ క్లబ్ కార్యదర్శి పసుమర్తి వెంకట ప్రసాద్ (బుజ్జి), కోశాధికారి బి.వి.ఎస్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఐ హాస్పిటల్ ట్రస్ట్ ఆర్గనైజర్ సాయిక్రిష్ణ కుమార్, హాస్పిటల్ సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచ సికెల్ సెల్ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-వి. ఆర్. పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ సికెల్ సెల్ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సికెల్సెల్ వ్యాధి లక్షణాల గురించి ఆయన మాట్లాడుతూ రక్త కణాలు తగ్గటం, (రక్త హీనత)కళ్ళు పసుపు రంగులోకి మారడం, తీవ్ర మైన ఒళ్ళునొప్పులు కీళ్ల నొప్పులు , అలసట రావట్టం, పెరుగుదల సమస్య, పరీక్ష నిర్ధారణ కొరకు మీ గ్రామమునండే లేదా మీ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం నందు ఒక చుక్క రక్తం ఇవ్వట ద్వారా వెంటనే వ్యాధి నిర్ధారణ తెలుస్తుందనీ గిరిజన ప్రాంతం లో ఉన్నటువంటి 0నుండి 40 సంవత్సరం వయసు లో వున్నా గిరిజన ప్రజలందరూ సికెల్ సెల్ ఎనిమియా పరీక్ష చేయించు కోవాలనీ 2047 నాటికీ సికెల్ సెల్ ఎనిమియా వ్యాధి నిర్మూలన గురించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదం డాక్టర్ స్వర్ణలత, పి హెచ్ ఎన్ భద్రకాళి ఏ ఎన్ ఎం లు హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడా విజేతలకు జేకే సిటీ ఆధ్వర్యంలో నగదు బహుమతులు

విశాలాంధ్ర-చింతూరు: మండలంలోని కుమ్మూరు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలలో విన్నర్స్ గా చింతూరు కు చెందిన యు ఎఫ్ సి టీం విజయం సాధించగా రన్నర్స్ గా కూనవరం మండలం చిన్న ఆర్కూర్ రన్నర్స్ గా నిలిచింది. ఈ క్రికెట్ క్రీడల్లో మొత్తం 80 టీములు పాల్గొన్నాయి. అంతిమ ఫైనల్ లో చింతూరు పెదర్కూర్ పోటీలో తలపడగా చింతూరు విన్నర్స్ గా నిలిచింది. విన్నర్స్ యు ఎఫ్ సి టీంకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జేకేసి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ 70 వేల రూపాయలను అందజేశారు. రన్నర్స్ టీం చినార్కూర్ వారికి 40 వేల రూపాయల నగదును అందజేశారు. ఇరు జట్ల మధ్య జరిగిన క్రీడా పోటీ అత్యంత ఆసక్తికరంగా కొనసాగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా మానవ సంబంధాలు పెంపొం దించేదిగా ఉంటాయన్నారు. యువకులందరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని దేశానికి వెన్నుముకగా నేటి యువత శక్తిదాయకంగా తయారు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కుమ్మూరు గ్రామ కమిటీ వారు రాము, హరి, శివ, బాబు, జంపు, దినేష్, కొరస భద్రయ్య, సోడి నారాయణ, సవలమ్ కన్నా రావు, గ్రామ పెద్దలు అణిగి చంద్రయ్య, అనిగిచిన్నబి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డే విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పాలకొండ: రెవెన్యూ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెవెన్యూ ఉద్యోగ సంఘ నాయకులు గురువారం పేర్కొన్నారు నేడు అనగా శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులు పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

అమృత సరోవర్ ద్వారా చెరువుల అభివృద్ధి: ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా చెరువుల అభివృద్ధి ఆధునీకరణ కోసం అమృత సరోవర్ పథకం ఎంతగానో దోహదపడుతుందని, దీని మూలంగా చెరువులు కూడా సుందరీకరణగా మారి ఆహ్లాదకర వాతావరణంలో దర్శనమిస్తాయని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ప్రభుత్వం కొత్తగా చేపట్టిన అమృత్ సరోవర్ పథకం ద్వారా చెరువుల ఆధునీకరణ పనులను గురువారం అయినా మండలంలోని నర్సిపురం గ్రామంలో ప్రారంభించారు. గ్రామ ప్రధాన రహదారి కి అనుకొని ఉన్న కోనేటి ఆధునీకరణ కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో చెరువులు ఆక్రమణకు గురయ్యాయని ప్రస్తుత కూటమి హయాంలో చెరువులో అభివృద్ధికి నోచుకోవడము ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. నియోజకవర్గ పరిధిలో గల అనేక చెరువులను ఈ పథకం కింద గుర్తించి విడతల వారీగా అభివృద్ధి పరచడంతో పాటు చెరువు గట్టుపై వాకింగ్ ట్రాక్ చిన్నారుల ఆట వస్తువులు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు వంటివి చేయడంతో పాటు చెరువుల బలోపేతానికి కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ మాజీ ఎంపీపీ గొట్టాపు గౌరీ, వెంకటరమణ తెదేపా నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు

విశాలాంధ్ర-పార్వతీ పురం రూరల్: మండ లంలోని నర్సి పురం గ్రామంలో ఎస్సీ విధి, బంగారమ్మ కాలనీ, బీసీ కాలనీ వీధులకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని, త్వరగా మంచినీటి ట్యాంకు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర సంబంధిత ఆర్డబ్ల్యుఎస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గురువారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన స్వగ్రామం కావడంతో ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకం అందరికీ వర్తింప అయ్యిందా... ఇంకెవరికి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అయ్యాయా లేదా అన్న విషయంపై క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ వీధుల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని రక్షిత మంచినీటి ట్యాంక్ నిర్మాణం నూతనంగా చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. క్షేత్రస్థాయిలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి విషయాన్ని వివరించారు సాధ్యమైనంత వరకు ట్యాంక్ నిర్మాణం చేపట్టడానికి ప్రతిపాదనలు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

యోగా పై సమీక్ష సమావేశం



విశాలాంధ్ర-వీరఘట్టం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో బి వెంకటరమణ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. జూన్ 21 వ తేదీన జరుగు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను మండలంలో గల 24 సచివాలయాల నందు నిర్వహించుటకు గాను తీసుకోవలసిన చర్యల గురించి పంచాయతీ కార్యదర్శులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాలు తనిఖీలు

విశాలాంధ్ర-కొమరాడ: ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం కోనేరు చెక్ పోస్ట్ వద్ద ఎస్ ఐ కె నీలకంఠం ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తామని అక్రమంగా మద్యం గంజాయి నాటు సారా వంటి అక్రమ రవాణా జరిగినట్లయితే చర్యలు తప్పవని అలాగే పార్వతిపురం నుండి ఒరిస్సా వెళ్లే వాహనాలు వర్షా నుండి ఆంధ్రాకు వచ్చే వాహనాలు ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

శ్రీ గంగాలమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో పాల్గొన్న కంబాల

విశాలాంధ్ర-గంగవరం: గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన శ్రీశ్రీశ్రీ గంగాలమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో విశ్వహిందూ దర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత గ్రామ గిరిజనులు, మహిళలు ఆయనకు హరతులు పట్టి, ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మ వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో కోలాటం కళాకారులకు 10,000 రూపాయలు, తీన్మార్ కళాకారులకు 7,000 రూపాయలు, క్రీడాకారులు క్రికెట్ కిట్ కు 10,000 రూపాయలు, వాలీబాల్ కిట్ కు 3,000 రూపాయలు, డప్పు కళాకారులకు1,000 రూపాయలను కంబాల శ్రీనివారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను, పరిరక్షించడం కోసం కృషి చేస్తున్నానన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పలు గ్రామాలలో సాంస్కృతి, సంప్రదాయలు ఉట్టి పడేలా జాతర నిర్వహణకు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, వరసాల ప్రసాద్, దాసరి ధర్మ రాజు, బత్తుల నానాజీ, యూత్ లీడర్ రమేష్, కరీబండి వెంకటేశ్వర రావు, సుధా, దుర్గ ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విధులకు హాజరు కాని కార్యదర్శి మాకొద్దు...



విశాలాంధ్ర-కురుపాం : విధులకు సక్రమంగా హాజరు కాని పంచాయతీ కార్యదర్శి మాకొద్దని కిచ్చాడా గ్రామ సర్పంచ్ గవర రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆమె పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సచివాలయానికి వెళ్లన సమయంలో పంచాయతీ కార్యదర్శి జి.అప్పలనాయుడు సచివాలయానికి రాలేదని సచివాలయ సిబ్బందికి అడుగుతే తెలియదు అన్నారని అప్పుడు ఎంపీడీఓ జె. ఉమామహేశ్వరి కి ఫోన్లో సంప్రదించి అడగగా నాకు తెలీదని కనీసం సమాచారం ఇవ్వలేదని ఎక్కడికి వెళ్లాడో కూడా తెలియదని ఆమె తెలియజేశారని నేను ఫోన్ చేసిన కనీసం ఫోను ఎత్తే పరిస్థితి కనబడలేదని ఇపుడు కాకుండ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండకుండా సచివాలయానికి రాకుండా విధులకు దుమ్మా కొడుతూ తిరుగుతుంటాడని ప్రజలు వివిధ రకాల పనుల మీద సచివాలయనకి ఆయన సంతకాలు నియమిత్తం వస్తున్నప్పటికీ ఆయన అందుబాటులో ఉండక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంచాయితీలో పారిశుద్ధం సమస్య తీవ్రంగా ఉందని విష సర్పాలు తిరుగుతున్న వీధి లైట్లు లేక ప్రజలు రాత్రిపూట బయటకు రావాలంటే భయపడుతున్నారని పంచాయితీ అభివృద్ధి చెందాలంటే సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి సమన్వయంతో సచివాలయ సిబ్బందిని, ప్రజలను కలుపుకొని వెళ్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలమని అటువంటిది ఆయను నిత్యం సచివాలయానికి రాడు ఫోన్ కి అందుబాటులో ఉండడని అటువంటి పంచాయతీ కార్యదర్శి మాకు ఎందుకని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఆయనను మా పంచాయతీ నుండి తప్పించి వేరే కార్యదర్శిని వేయాలని కోరుతున్నానని అన్నారు.

బస్సు ఢీకొని వికలాంగురాలు మృతి



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని నర్సిపురం గ్రామ శివారు వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని వికలాంగురాలు అక్కడికక్కడే మృతి చెందింది. బుధవారం సాయంత్రం గ్రామ శివారులో గల చర్చి వద్ద ప్రార్థనలో పాల్గొని తిరిగి ఇంటి ముఖం పడుతున్న సమయంలో వికలాంగుల ట్రై సైకిల్ పై వస్తున్న సమయంలో విశాఖ నుంచి పార్వతీపురం వస్తున్న ఎక్స్ప్రెస్ బస్సు బలంగా ఢీ కొట్టింది. దీంతో వికలాంగుల పొందూరు అప్పమ్మ (55)అక్కడికక్కడే ప్రాణాలు వదలగా,ఆమె సహాయకురాలు, మరొక వ్యక్తి అప్పలరాజుకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై సంతోషి ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

క్రిమిసంహారక మందులు కొనేటప్పుడు రశీదు తప్పనిసరి

వ్యవసాయ శాఖ అధికారిని, చింతల భారతి



విశాలాంధ-మక్కువ: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో గురువారం, వ్యవసాయ శాఖ అధికారిని, చింతల భారతి ఆధ్వర్యంలో ఎరు వుల షాపు డీలర్లతో సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో ముఖ్యంగా, గ్రామస్థాయిలో గాని, మండల స్థాయిలో గాని, గ్లైపోసిట్, కలుపు మందు, విక్రయాలు చేయరాదని, భారత ప్రభుత్వం నిషేధించింది,, కావున ఏ ఒక్కరైనా అమ్మినచో చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె అన్నారు, అదేవిధంగా రైతులు విత్తనములు గాని, ఎరువులు కానీ క్రిమిసంహారక మందులు, కొనేటప్పుడు, తప్పనిసరిగా, రసీదులు అందజేయాలని సూచించారు, ప్రతి దుకాణంలో తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్, అమ్మకపు రిజిస్టర్, మరియు ధరల పట్టిక ఉండాలని , ఆదేశించారు, రైతుల యొక్క భూమి ఆధారంగానే, విత్తనాలు అందజేయాలని సూచించారు, ఎవరికైనా భూమికి మించి అదనంగా విత్తనాలు గాని ఎరువురు గాని అమ్మినట్లు మా దృష్టికి వచ్చిన తో, కఠిన చర్యలు, తప్పవని ఆమె అన్నారు, కార్యక్రమంలో, వ్యవసాయ శాఖ సిబ్బంది, బి రామ్ కుమార్, కె. వెన్నెల, మండలంలోని ఎరువుల, మరియు విత్తనాలు దుకాణ ల యాజమానులు పాల్గొన్నారు.

రేగుల గూడ అటవీ ప్రాంతంలో ఏనుగుల సంచారం

విశాలాంధ్ర-సీతంపేట: మండలం పులిపుట్టి పంచాయతీ, రేగుల గూడ తోటల్లో ఏనుగులు గుంపు సంచారం చేస్తుందని అటవీశాఖ బీట్ అధికారి దాలినాయుడు తెలిపారు. ఏనుగులు సంచరిస్తున్న ప్రాంతాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అటవీ ప్రాంతంలో పనులపై వెళ్లేవారు జాగ్రత్త వహించాలని తెలిపారు.

శంకరశతకం పుస్తక అవిష్కరణ...



విశాలాంధ్ర-పాలకొండ: పాలకొండ పట్టణంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంస్కృత పండితుడు బౌరోతు శంకర్రావు రచించిన శంకర శతకం పుస్తక ఆవిష్కరణ గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు దాసరి నాగభూషణం మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని సాహిత్యాన్ని వెలుగులోకి తెచ్చి కృషి చేస్తున్న మన బౌరోతు శంకర్రావు మాస్టారు ధన్యులు అని కొనియాడారు అనంతరము పుస్తక రచయిత శంకర్రావు మాట్లాడుతూ తెలుగు శతక సాహిత్యంలో వాడుక భాషలో రచించిన శంకర శతకం పుస్తకం అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడుతుందని దీని ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు ప్రస్తుతం సమాజంలో ఉన్న అన్ని అంశాలను తీసుకొని రచించడం జరిగిందని భగవత్ అనుగ్రహంతో ఈరోజు పుస్తక ఆవిష్కరణ జరిగిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జూలై9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కురుపాం : జూలై 9 న దేశవ్యాప్తంగా కార్మికులు చేపట్టబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి.వి. రమణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అంగన్వాడి వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు పి .సరళ కుమారి ఆధ్వర్యంలో జరిగినటువంటి సభకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బి.వి. రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్లను ప్రవేశపెట్టడం ద్వారా కార్మికుల యొక్క హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తున్నదని , పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల యొక్క వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను భవనిర్మా కార్మికులకే ఖర్చు పెట్టేలా చట్టం రూపొందించి, ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు కనీస వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని, గిరిజనులు, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, గ్రామీణ వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమ్మెకు సంబంధించిన గోడపత్రికలను వివిధ సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు పి.సరోజ, కృష్ణవేణి, ,వెంకటరత్నం, వివిధ సంఘాల నాయకులు,కూరంగి సీతారాం, పి. సంఘం నాయుడు, పాపమ్మ, జానకి, అప్పల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుల్ని ఆదుకోండి...

- షట్టర్ మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేయాలి

- ఎమ్మెల్సీ విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే కళావతి, డిమాండ్

విశాలాంధ్ర-పాలకొండ: రైతులను ఆదుకోండి షట్టర్ మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన చేయండి ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మాజీ ఎమ్మెల్యే విశ్వాస రాయి కళావతి డిమాండ్ చేశారు గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తోటపల్లి ప్రధాన కాలువలు వద్ద ప్రస్తుతం షట్టర్లు శిథిలావస్థకు చేరుకున్నవి. ప్రస్తుతం ఎడమ మరియు కుడి ప్రధాన కాలువల యొక్క షట్టర్ లు సక్రమంగా నియంత్రణ లేకపోవడం వలన రిజర్వాయర్ లో ఉన్న నీరు కాలువల గుండా రైతుల పొలాలలో నిల్వ ఉండటం వలన రైతులు వారి వ్యవసాయ పనులకు ఇబ్బంది కలుగుతుంది. ఈ ప్రధాన షట్టర్లుకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టనట్లయితే రానున్న ఖరీఫ్ సీజన్ లో అధిక వర్షాలు సంభవించినప్పుడు రిజర్వాయర్ కి చేరిన వరదనీరు అధికమొత్తంలో కాలువలులోకి చేరి కాలువ గట్లుకు గండీలు పడే అవకాశం ఉంది మరియు రిజర్వాయర్ గట్టు కూడా దెబ్బతీనే ప్రమాదం ఉంది. 2023- 2024లో ఈ యొక్క షట్టర్స్ అలాగే ఎడమ ప్రధాన కాలువ లింక్ కెనాల్ వద్ద రక్షణ గోడలు నిర్మించుటకు అప్పటి చీఫ్ ఇంజనీర్ తో స్థానిక ఎమ్మెల్యే లు మరియు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ చర్చించి షట్టర్ల మరమ్మతులకు సుమారు 20 లక్షలు తో అంచనాల తయారు చేయించి టెండర్ స్టేజ్ కి తీసుకురావడం జరిగింది.అలాగే ఎడమ ప్రధాన కాలువ వద్ద లింక్ కెనాల్ రక్షణ గోడ నిర్మాణం కోసం తగు సాంకేతిక అనుమతులు కూడా సమకూర్చి పనులు చేపట్టడానికి సిద్ధం చేయడం జరిగింది. 2022 సంవత్సరంలో కుడి ప్రధాన కాలువ వద్ద ఉన్న లింక్ కెనాల్ తుఫాన్లు వలన దెబ్బతిన్నప్పుడు అప్పుడు స్థానిక రాజాం ఎమ్మెల్యే లు, మరియు ఎమ్మెల్సీ వారి చొరవతో యుద్ధప్రాతిపదికన అక్కడ రక్షణ కూడా నిర్మించి దిగువ ఉన్న ఆయకట్టు రైతులకి సకాలంలో నీటిని అందించి పంటలు దెబ్బ తినకుండా చూడడం జరిగింది. తదుపరి 2024 లో ప్రభుత్వం మారిన తర్వాత షట్టర్లు మరామత్తుల పనిని మరియు ఎడమ కాలువ లింక్ కెనాల్ వద్ద రక్షణ గోడ నిర్మాణ పనులను బుట్టదాఖలా చేశారు. అదేవిధంగా ఆధునీకరణ పనులు అర్ధాంతరంగా నిలిపివేయలని ప్రభుత్వం వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కావున ఈ పనులు ఏవి ముందుకు సాగడం లేదు దీనివలన ఈ ప్రాంతం రైతాంగం మొత్తం చాలా నష్టపోతున్నారు. తోటపల్లి పాత బ్రిడ్జ్ వద్ద కుడి ఎడమ కాలువల షట్టర్ల పరిశీలనకు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు పాలకొండలో ఎమ్మెల్సీ ఇంటి వద్ద నుంచి బయలుదేరుటకు నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరడమైంది.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలి..

క్రయవిక్రయాలలో నాణ్యత ప్రమాణాలు పాటించండి

ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోండి

జి సి సి చైర్మన్ శ్రావణ్ కుమార్.

విశాలాంధ్ర- చింతపల్లి : కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో సిబ్బంది కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. తెదేపా పాడేరు నియోజక వర్గం ఇన్ ఛార్జ్ గిడ్డి ఈశ్వరి, పాడేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ బొర్రా విజయ రాణిలతో కలిసి గురువారం ఆయన చింతపల్లి లో పర్యటించారు... ఈ సందర్భంగా చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో జి సి సి డివిజనల్ మేనేజర్ బుక్క వెంకటేష్ ఆధ్వర్యంలో చింతపల్లి, గూడెం కొత్త వీధి మండలాలకు చెందిన జి సి సి ఉద్యోగులు, సిబ్బందితో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ ద్వారా ప్రజలకు అందుతున్న నిత్యావసర సరుకులు పంపిణీ లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. సమయ వేళలు పాటిస్తూ, ప్రజలనుంచి మన్ననలు పొందేలా విది నిర్వహణ ఉండాలన్నారు. ప్రజల నుంచి పిర్యాదులు రాకుండా చూసుకోవలసిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. 60 ఏళ్ల వయసు కలిగిన వృద్ధులకు, వికలాంగులకు నిత్యవసర సరుకులను ఇళ్ల వద్దకు తీసుకొని వెళ్లి పంపిణీ చేయాలని సూచించారు. ఈ విధానంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. నిత్యవసర సరుకులు పంపిణీ లో ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కార దిశగా ఆలోచన చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో కాఫీ సాగు చేస్తున్నప్పటికీ మన్య ప్రాంతంలో గిరిజన రైతులు సాగు చేస్తున్న కాఫీ పంటకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని, దీనికి కారణం ఈ ప్రాంతంలో కాఫీ ని సాంప్రదాయ పద్ధతులలో, సేంద్రీయ విధానం ద్వారా సాగు చేయడమే అందుకు కారణం అన్నారు. అదేవిధంగా మన్య ప్రాంతంలో విరివిగా సాగయ్యే మిరియాలు,పసుపు వంటి వాణిజ్య పంటలకు కూడా మంచి గుర్తింపు ఉందన్నారు. వీటిని జి సి సి ద్వారా గిట్టుబాటు ధర చెల్లించి, కొనుగోలు చేసే యోచనలో జి సి సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, గిడ్డి ఈశ్వరి, తెదేపా అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, చల్లంగి జ్ఞానేశ్వరి, పార్టీ సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, పెదిరెడ్ల బేతాళుడు, చింతపల్లి జి సి సి మేనేజర్ సుగునాదం, చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల చెందిన జి సి సి ఉద్యోగులు,సిబ్బంది, కూటమి పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

మెలియకంచేరు లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-పాచిపెంట: చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని 90% రాయితీపై గిరిజనులకు విత్తనాలు అందిస్తున్నామని గిరిజన రైతులు ఈ రాయితీలను సద్వినియోగం చేసుకొని చిరుధాన్యాల విస్తీర్ణాన్ని దిగుబడులను పెంచాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు కోరారు. మెలియాకంచేరు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ గిరిజన రైతులు పోడు మొక్కజొన్న సాగులో మొక్కజొన్న సాగును చేపట్టవద్దని ఎకరానికి కనీసం 5000 ఆదాయం కూడా రావట్లేదని గిరిజన రైతులే తెలియజేస్తున్నారని ఈ సంవత్సరం చోడి పంట కు కేజీ 49 రూపాయల వరకు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని ఎలాంటి సాగు ఖర్చులు లేని చిరుధాన్యాల ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. చిరుధాన్యాలను జీవామృతాలను ఉపయోగించి సాగు చేసినట్లయితే దిగుబడులు మరింతగా పెరుగుతాయని మొక్కజొన్న సాగు ద్వారా రసాయన ఎరువులను పోడు భూమిలో వేయడం వలన పోడు వ్యవసాయం తొందరగా నిస్సారం అవుతుందని కాబట్టి గిరిజన సాంప్రదాయ పంటల ద్వారా రైతులు అధిక ఆదాయాన్ని పొందాలని కోరారు.

తల్లికి వందనం విద్యార్థులకు వరం

జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-చింతపల్లి : తల్లికి వందనం విద్యార్థులకు వరమని తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ లు అన్నారు. గురువారం చింతపల్లిలో సుడిగాలి పర్యటన చేసిన వారు స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ వసతి గృహ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో తల్లికి వందనం పథకం విద్యార్థులకు వరంగా మారిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉన్న ఒక్కరికి మాత్రమే అమ్మ ఒడి పేరిట నగదు జమ చేసే వారిని ఆ పథకాన్ని కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరిట ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరిట నగదు జమ చేయడంతో విద్యార్థులు ఉన్న ప్రతి ఇంట పండగ వాతావరణం నెలకొంది అన్నారు. పిల్లలను చదివించుకునేందుకు తల్లిదండ్రులు పడే ఆర్థిక భారాన్ని కూటమి ప్రభుత్వం చాలావరకు తీర్చేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే క్రమంలో నాణ్యమైన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న సన్న బియ్యంతో ఆహారం అందించడం హర్షనీయం అన్నారు. ఈ సందర్భంగా ఆ వసతి గృహ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి ఎస్ ఎన్ రాజు, వసతి గృహ అధికారిని నూక రత్నం, ఉపాధ్యాయునిలు గిడ్డి ఈశ్వరి, శ్రావణ్ కుమార్ లను దుస్సాలువా లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ..

మన్యంలో టీడీపీ పటిష్టతకు సమన్వయంతో పనిచేయండి

పాడేరు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఈశ్వరి

విశాలాంధ్ర-చింతపల్లి: మన్య ప్రాంతంలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టపరిచేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో కృషి చేయాలని ఆ పార్టీ పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. గురువారం రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో కలిసి కూటమి పార్టీలకు చెందిన నాయకులతో సమావేశమైన ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాలలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మన్య ప్రాంతంలో కూటమి ప్రభుత్వ లక్ష్యాలను, అదే క్రమంలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టపరిచేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. గతంలో వైకాపా ప్రభుత్వం చేసిన పొరపాట్ల వలన రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. దాన్ని సరి చేసేందుకు కూటమి పార్టీలు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఒకవైపు ఆ ప్రభుత్వంలో జరిగిన నష్టాలను పూడ్చుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు రేయింబవళ్లు శ్రమిస్తున్నారన్నారు. అటువంటి వారి నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, సైనికుల్ల పనిచేయవలసిన అవసరం ఉందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జనసేన పార్టీ మండల అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు, వంతల బుజ్జిబాబు సహా ఆ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిఎ జుగా తో ఆదివాసీ గ్రామాలకు మహర్దశ...

విశాలాంధ్ర-కురుపాం : డిఎ జుగా తో ఆదివాసీ గ్రామాలకు మహర్దశ అని, మౌలిక సదుపాయలు కల్పించడమే లక్ష్యం గా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన డిఎ జుగా కార్యక్రమం విజయవంతం గా అమలు చేయటమే లక్ష్యం అని ఎంపిడిఓ జె.ఉమామహేశ్వరి తెలిపారు. మండలంలోని మరిపల్లి లో గురువారం డిఎ జుగా కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ ఎఓ చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ అచ్చయ్యమ్మ, ఏపీఓ పి. బావాజీ, ఆర్డబ్ల్యూఎస్ వేణుగోపాల్,వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ట్రాన్స్కో అధికారుల నిర్లక్ష్యానికి రెండు వారాలుగా చీకట్లోనే మగ్గుతున్న గుమ్మిరేవుల పంచాయితీ ప్రజలు

విశాలాంధ్ర-సీలేరు: జీకేవీధి మండలం పంచాయతీలో గత రెండు వారాలుగా కరెంటు సమస్య తీవ్రంగా వేధిస్తుందని బిఎల్ఓ రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర మార్క్ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడినా పడకపోయినా కరెంటు మాత్రం ఉండటం లేదని ట్రాన్స్కో అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లినా సమస్యను పరిష్కరించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు గుంగ్రేవుల పంచాయతీలో కరెంట్ స్తంభాలపై చెట్లు విరిగి పడినప్పుడు మా గిరిజనుల సహాయంతో వాటిని తొలగించి ట్రాన్స్ సిబ్బందికి సహాయపడ్డామని, ప్రస్తుతం గత రెండు వారాలుగా సుమారు 30 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయనన్నారు. రాత్రిపూట కరెంటు లేక పోవడంతో ఇళ్లలోకి పాములు ప్రవేశిస్తున్నాయని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్కి కరెంటు సమస్యపై ఫిర్యాదు చేస్తామన్నారు. ఇకపై మాకు కరెంట్ అక్కర్లేదని దారకొండ సబ్ స్టేషన్ ద్వారా అధికారులు కిరోసిన్ పంపిణీ చేయాలని ఆయన కోరారు.

నేడు రెవిన్యూ దినోత్సవం

విశాలాంధ్ర,పార్వతీపురం : నేడు రెవిన్యూ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 10 గం.లకు కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో వేడుకలు నిర్వహించబడతాయని తెలిపారు. రెవెన్యూ డే సందర్భంగా ప్రతీ రెవెన్యూ కార్యాలయంలో వేడుకలు జరుగుతాయని అన్నారు. ఈవేడుకల్లో రెవెన్యూ ఉద్యోగుల బాధ్యతలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ వివరించారు.

యోగాంధ్రకు సమాయత్తం కావాలి

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లావ్యాప్తంగా ఈ నెల 21న జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి సమాయత్తం కావాలని జిల్లా కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులు, జిల్లా, మండల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో యోగాంధ్ర, స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్రా, డిఎ జుగా తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం 7.00గం.ల నుంచి 8.00గం.ల వరకు విశాఖపట్నంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో భారత ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్నారని, అదే సమయంలో జిల్లావ్యాప్తంగా గుర్తించిన 3,150 వేదికల వద్ద యోగా కార్యక్రమం జరగాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 5.42 లక్షల మంది యోగాలో రిజిష్టర్ చేసుకున్నారని, వీరంతా ఆ రోజు పాల్గొనేలా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి వేదిక వద్ద తక్కువ సంఖ్యలో కాకుండా, నిర్దేశించిన సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల వరకు యోగాను తీసుకువెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని, అందుకు తగిన విధంగా ప్రతి చోటా ప్రజలు భాగస్వాములయ్యేలా చూడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతీ వేదిక వద్ద బ్యాక్ డ్రాప్ బ్యానరు, సౌండ్ సిస్టం, ప్రత్యక్ష ప్రసారం, గ్రీన్ మ్యాట్ ఇతరత్రా ఏర్పాట్లు ఉండాలని, ఆ రోజు ఉదయం 6.00గం.లకే అందరూ సిద్ధంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. యోగా చేసే సమయంలో తప్పనిసరిగా క్వాలిటీతో కూడిన ఫొటోలు, వీడియోలు తీయించాలని, అలాగే ప్రజా స్పందన కూడా తీసుకోవాలని కలక్టర్ వివరించారు. యోగాలో పాల్గొన్నవారికి తప్పనిసరిగా పార్టిసిపేషన్ సర్టిఫికేటును అందించాలని, ఆ పనులు గురువారం నాటికి పూర్తిచేయాలన్నారు. 21న జరగనున్న యోగాంధ్రలో ప్రజలతో పాటు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా భాగస్వామ్యం కావాలని సూచించారు. యోగాంధ్రలో పాల్గొనే వారందరూ ఒకే మాదిరిగా చేసేలా ముందు రోజున రిహార్సల్స్ చేయించాలని కలెక్టర్ హితవు పలికారు. లిసార్వత్రిక ఆరోగ్యం - సుస్థిర జీవితశైలిలి నినాదంతో యోగాంధ్ర కార్యక్రమం ప్రత్యేకతను ప్రజలకు చేరవేయాలని, ఆ రోజు మాత్రమే కాకుండా యోగా దినచర్యలో ఒక భాగం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం అదే రోజు స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్రా కార్యక్రమం ఉంటుందని, దీనిలో కూడా జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని అన్నారు. ఇందుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, ప్రోగ్రాం అధికారి డా. ఎం.వినోద్ కుమార్, డా. టి.జగన్మోహనరావు, డ్వామా పథక సంచాలకులు కె.రామ చంద్రరావు, డీపీఓ టి.కొండలరావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, ఐటీడిఎ ఏపీడీ ఎ.మురళీధర్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్. కృష్ణవేణి, జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి ఇ.అప్పన్న, జిల్లా మత్స్య శాఖాధికారి టి.సంతోష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యోగాంధ్ర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని 35 గ్రామపంచాయతీలో యోగాంధ్ర కార్యక్రమాన్ని శనివారంనాడు దిగ్విజయముగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు పిలుపునిచ్చారు. గురువారం నాడు సీతానగరం మండలంలో పంచాయతీ కార్యదర్శులుతో యోగాంధ్ర సన్నాహాలుపై, స్వర్ణ పంచాయతీ యాపులో ఇంటి పన్నుల వసూలు, ఆధార్ నెంబర్ నమోదులు, పారిశుధ్యము, పంచాయతీల్లో చేపట్టాల్సిన పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్నింటిని వివరించారు. అనంతరం పెదభోగిలి పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. చెత్త సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బదిలీలతో గిరిజన ప్రాంతాల్లో అగమ్యగోచరం..

పట్టణాలకు తరలిపోతున్న ఉపాధ్యాయులు..

విశాలాంధ్ర-కొయ్యూరు: బదిలీలతో గిరిజన ప్రాంతాల్లో ఖాళీ అయి పట్టణాలకు తరలి పోతున్న ఉపాధ్యా యులు.. దీంతో చాలా గ్రామాల్లో ఏజెన్సీ ప్రాంతంలో బడులు చతికిలబడి ఉన్న పరిస్థితి నెలకొంది. అనేక మారుమూల గిరిజన ఆదివాసీ గ్రామాల్లో బడులు తెరిచి దాదాపు వారం కావొస్తున్న నేటికీ చాలా చోట్లా టీచర్స్ వెళ్ళలేని పరిస్థితే ఉన్నట్టు తెలుస్తుంది. ఈ కోవకు చెందినదే కొయ్యూరు మండలంలో పలు స్కూల్స్ ఉన్న ట్లు బోగట్టా. భూదరాళ్ళ పంచాయితీ శివారు '.గరిమండ ' గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గతంలో పనిచేసిన టీచర్ ఉన్నత చదువుల అభ్యసన కొరకు సెలవు తీసుకోవటం వంటి క్రమంలో ఈ పాఠశాలకు దూరపాలెం పాఠశాల లో పనిచేసే చిన్నిబాబు అనే ఉపాధ్యాయుడుని డిప్టేషన్ పై ఈ పాఠశాలకు అధికార్లు పంపించారు. ప్రస్తుతం బదిలీల కారణంగా చిన్నిబాబు మళ్ళీ ఈ పాఠశాలకు గైరహజర్ కావటంతో ఈ పాఠశాల వారం అయినా పునః ప్రారంభం కావస్తున్నా తిరిగి తెరుచు కొకపోవటం బాధాకరం అని ఆ గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యా శాఖ అధికార్లకు పిర్యాదు చేసినా ఎటువంటి స్పందన లేకపోవడం పట్ల గ్రామస్తులు టీచర్స్ తీరు పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత పాఠశాలలకు వెళ్లేందుకు అవసరమైన సరిపికెట్లు ఇచ్చే నాథుడు లేక నూతనంగా జాయిన్ అయ్యే పిల్లలు మరింత ఆత్రుతగా ఎదురు చేస్తున్న పరిస్థితి. విద్యా శాఖ అధికార్లు తక్షణమే స్పందించి పాఠశాల ను తెరవాలని పిల్లల తల్లిదండ్రులు కొర్ర తిరుపతి, పంద్రా పరమేశ్వరరావు, వెలుసూరీ రాజేశ్వరరావు తదితరులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో మాతృ భాషా ఉపాధ్యాయులను ఐటిడిఏ నియమించిందని గరిమండ ప్రస్తుతం వారు లేకపోవటంతో పాఠశాలను ఉపాధ్యాయుల ౹ఎవ్వరూ లేక పిల్లలే తెరుచు కుంటున్నట్టు పిల్లల తల్లిదండ్రులు తెలియజేసారు.